

# అల్లుని

"హరి భగవంతుడా! ఈ గడ్డమనేది ఎందుకు పెట్టేవయ్యా, మూడు మూణ్ణాళ్ళకి ఓ మూణ్ణాలు దండుగకి కాకపోతే" అనుకున్నాడు శివకామయ్య, భగవంతుని సృష్టిలో ఇదొక తప్పైనట్లు.

"అయ్యో! కామయ్య చేతిలో కానీ లేదే, అని ఏమన్నా పెరుగుదల ఆగిందా, యీ వెధవగడ్డం! ఒకటే పెరిగిపోవటం సూపర్ వేసిన మొక్కలాగా" విసుక్కున్నాడు శివకామయ్య. శివకామయ్య ఎలాంటి మనిషంటే అతగాడు ఏదైనా కావాలనుకుంటే తటాలున అది తన చేతిలో పడవలసిందే. లేకపోతే చిందులు, గంతులు వెయ్యటం అతని ఆచారం. ఇబ్బంది వచ్చినప్పుడు ఆమాత్రం ఓర్పు లేకపోతే ఎలా, అని ఎవరైనా హితం గరపినా ఆగేది లేదు. అసలు మానవజీవితమే కష్టసుఖాల కలగలుపు అన్నారు 'కలిమిలేములకు పుట్టినిల్లు' అని కూడా ఇంకోచోట వుంది.

ఇంతకూ శివకామయ్య కొచ్చిన పెదకష్ట మేమీ లేదు. తినా కుడవా వుండి, జీవితాన్ని క్రొత్త సిమెంటురోడ్డుమీద సరిక్రొత్త డన్‌లప్ టైర్ల బండిలా, సాఫీగా లాగేస్తున్న అతగాడికి వచ్చిన శాంపిల్ పేకెట్ లాంటి చిన్న సైజు కష్టమేమిటయ్యా అంటే, ఆరోజు సమయానికి చేతిలో చిల్లిగవ్వ అయినా లేకపోవటం. మీకు నాకు కాకపోవచ్చు కాని, శివకామయ్య దృష్టిలో ఆరోజు, ఎలిజబెత్ మహారాణి పట్టాభిషేక మహోత్సవ శుభదినంలాంటిది. కాని అనుకోకుండా ఒక నిష్ట దరిద్రపుగొట్టుదిగా తయారయి ఊరుకుంది. కామయ్య ఆలోచిస్తూ పడక్కుర్చీలో కూర్చున్నాడు. డబ్బులు కావాలిప్పుడాయనకి. ఎలా వస్తాయి? మరీ అప్పుడప్పుడే కావాలంటే ఎలా వస్తాయి. అదే ఆలోచిస్తున్నాడు. ఏమీ పాలుపోయింది కాదు.

"ఒసే, అమ్మీ! డికాక్షన్ మరీ ఎక్కువేసి, పాలు చిక్కనివిపోసి, స్ట్రాంగ్‌గా, మనపెద్ద మరచెంబు గ్లాసునిండా కాఫీ పట్రావే ముందు", అని వంటయింట్లోకి పురమాయించేడు. ఆరోజు ప్రొద్దున్న ఆరు గంటలకే తొందరపడిపోయాడు కాఫీకి.

'ప్రభువాజ్ఞ' అన్నట్లుగా చిక్కగా, స్ట్రాంగ్‌గా కాఫీయేర్పాట్లు జరుగుతున్నాయి రుక్మిణమ్మ చేతిమీదుగా.

కుర్చీలో కూర్చున్న కామయ్య లాల్చీ

ఓగిరాల కృష్ణ

జేబులోకి చెయ్యిపోనిచ్చి, అల్లుడు వ్రాసిన ఉత్తరం మరొక్కసారి చూసుకున్నాడు. ఎన్నిసార్లు చూసినా ఒకటే ముక్క. అర్థంకాని ముక్క. "నేను రేపు ఉదయం బయలేరి నర్సాపురం వస్తున్నాను," అని. ఉత్తరం చూస్తే చిరాకేసుకొచ్చిందతనికి. "ఏమి రాతలంట ఈ రాతలు; అక్కడేమయిందో ఇక్కడేమయిందో తెలుసుకు చావటానికి, ఉభయకుశలోపరి తాలూకు వాక్యమే కనబడదాయె. పిల్లదాని సంగతే లేదాయె. పనిమాలి యిప్పుడెందుకొచ్చేదీ కారణమన్నా వ్రాసుకోడూ? ఎం. ఎస్‌సి. చదివేసుగదా అని, విజ్ఞానమంతా వీడి బుఱ్ఱలోనే ఉండగలదని పిల్లనిస్తే ఉత్తరంముక్కలో, నాలుగు పైసల స్థలం దండుగ చేసుకుంటూ, ఏమి కుర్రాడమ్మా వీడు!" కామయ్యకి కొత్తల్లుడి మీద కోపమొచ్చింది.

"కాఫీ...కాఫీ...ఎక్కడ? ... ఏదీ?" ఆలస్యమైపోతోందని కామయ్య కాఫీకి లోపలి కురకపోయాడు.

"అబ్బబ్బ, ఏమిటండీ, ఆ ఖంగారూ! వేళకొచ్చినా పాడావితే; మరి అంత చిన్న పిల్లాడిలా చేసారేమిటండీ" అంటూ రుక్మిణమ్మే ఎదురొచ్చింది కాఫీతో. వేడిగ్లాసు మెల్లిగా అందిచ్చింది.

గబుక్కున లాక్కున్నాడాయన. అతని కాపేక్ష ఆనినట్లు లేదు. గ్లాసుని అమాంతం కొట్టొచ్చిన కొబ్బరిబొండాం ఎత్తినట్లు ఎత్తి లోపలి సగపాయాన్ని ఊది అవతల పారేశాడు.

"అమ్మయ్య ఒక పని అయిపోయింది. తరువాత ఏం చెయ్యాలో తోచడం లేదు. అయినా ఏముంది చెయ్యడానికి" తన పనులు బాధ్యతలు తీరినట్లు తృప్తి నటించేడు.

"అయ్యో అదేమిటండీ! అల్లుడొస్తాంటేను. అవి యివీ త్వరగా తీసుకురండి. మరి భేషుగ్గా చేసి పంపద్దూ. లేకపోతే బాగుంటుందా" రుక్మిణమ్మ ఆరాటం.

"బాగుండకపోతే ఏంచేసేది? నా ఖర్మ! నా రాత! ఇలా రాసి పెట్టి ఉంది. మాటదక్క యోగ్యత లేదు కాబోలు."

"మీది మరీ విడ్డూరమండీ! ఏమంత కష్టమైనా రావడానికి వీల్లేదు అయ్యగారికి. దేముడి దగ్గర నుంచి రాతలవరకు నిందించడ

# ఆగమనం

మేనా?"

"చీమంతకష్టమేమి లే నీకడుపు బంగారం గాను. కొండంత కష్టమొచ్చిపడ్డేను."

"ఇంకానయం, యింకేదయినా, అన్నారు కాదు, ఇబ్బందులు ఎవరికైనా రావుటండి. దాంతో నానా శాపనార్థాలు పెట్టుకోవటం దేనికి? ఎదురింటి ప్లీడరుగారి నడిగి ఒక పది రూపాయలు బదులుతీసుకోండి. ఇంతలో పోయిందేముంది."

"వినున్నావ్! వినున్నావే! అప్పుటే! ఓసి వెర్రిపప్పినుగా, శివకామయ్యని అప్పు చెయ్యమంటావుటే, ఈనాస్తం ఎప్పుడైనా అప్పుచేసిందా! అప్పుకెప్పుడైనా చెయ్యి చాచిందా అంట ఒక పట్టాన్ని? అదేం కుదరదు."

"అయితే అల్లుడికి పచ్చడి మెతుకులు పెట్టి పంపమన్నారుటండి?"

"మరి పాలండబ్బు రావప్పుడు ఏం చేస్తాం? పెట్టు, పెత్తేఏం? వాళ్ళింట్లో తినడా ఏ?"

"వాళ్ళింట్లో తింటాడేమో, మనింట్లో తినడు. బాగుంది ఘట్టుదల. ఎవరైనా వింటే నవ్విపోతారు. అతనయినా ఏమనుకుంటాడు, పెళ్ళయి రెండేళ్ళయినా పూర్తికాలేదు అప్పుడే పాతపడ్డానల్లే ఉంది, అనుకోడూ."

"మరి లేకపోతే యిప్పుడీమన్ని ఎవరు రమ్మన్నారు?"

"అయితే రమ్మని పిలిస్తేనేనా, లేకపోతే, ఎందుకొచ్చావ్ పొమ్మంటారా?"

"పొమ్మని ఎవరన్నారే! పీఁకని పేరంటం గనుక ముట్టినంతవరకు సంతోషించాలన్నాను గాని."

"అత నేమీ గతిలేక వస్తున్నాడుటండీ, మీ యింట్లో పచ్చడిమెతుకులు తినిపోవడానికి?"

"మరి లేనప్పుడు ఏం చేస్తాం!"

"ఏం లేక పోవడమండీ మీరు మరీని; ఎక్కడైనా ఒక పదిరూపాయలు తీసుకునే కాడికి ఏం ఎగేసి పోతామనుకుంటారా. మన్ని చూస్తే అలా ఎవరూ అనుకోరులెండి," శివకామయ్య ఆలోచనలోపడ్డాడు. తను కూపస్థమండూకంలాంటివాడు. ఎప్పుడూ తన గొడవేదో తను చూసుకోవటం తప్ప; ఒకళ్ళ జోలికి పోంటికి ఒక పట్టాన్న పోడు. తనకున్న పరిచయ మేకొద్దిమందితో. అందులోనూ తన నిజాయితీనిపూర్ణంగా తెలిసినవారు బహుకొద్ది. ఎప్పుడైనా ఒకడికిచ్చేవాడే కాని పుచ్చుకునే అలవాటు లేదు. చేతికాగు కూడా. లేదనిపించుకుంటే పదార్థ వాన్ని తట్టుకోలేడు. రుక్మిణమ్మ అందుకుంది: "మన కుంది ఆ ఒక్క పిల్లది, దాని మొగుడేకదా. ఇక మనం కన బోయామా పెంచి పెళ్ళి చెయ్యబోయామా. అన్నీ హంగులూ చెయ్యకపోతే, అతనికి కోపం రాదుటండి. అమ్మాయి మాత్రం విషయం తెలిస్తే ఏమనుకుంటుంది. పెట్టినా, చేసినా, దానికి దాని మొగుడికేగా, మీరింత మొండికేస్తే ఎలా చెప్పండి."

నీకడుపు బంగారం కాను; ఉన్నదంతా దానికి కాకపోతే మగవారికి పెట్టేసే, నీకు సానుభూతి లేకపోయింది గాని; పదివేలు కట్నమిచ్చి పిల్లనిచ్చేనుగదా. అప్పిన లోటు రాకుండా చూశానుగదా. ఏదో యిబ్బంది యినా దూరకుంటే నువ్వట్లా మాట్లాడితే ఎట్లా చెప్పు." జాలిగా అన్నాడు కామయ్య.

"అవన్నీ కాదని ఎవరన్నారండి, యిప్పుడెక్కడో క్కడ తెచ్చి యివాళ్టికి జరపమంటుంటేను."

"ఇవాళేనో లేక ఎన్నాళ్లు కూర్చుంటాడో?"

"అట్టే లేదండి! ఇక మనింట్లోనే ఉండి పోతాడు."

"బాగా నేఉంది నీ పరిహాసం; ఎవర్ని బెదిరించవా అని నే చస్తోంటే; ఇంకా నయం పెళ్ళాన్నికూడా లాక్కురావటం లేదు, చీరలుగట్టా అని అగులుకు నేదానివి, వస్తుంటే సంధిమంత్రంలాగ."


"నాకు నీ ఊహాకి తట్టడం లేదు. ఒక్కడే ఎందుకొస్తున్నాడా, అసలెందుకొస్తున్నాడా అని, బహుశా ఆఫీసు పనులేమైనా ఉన్నాయేమోలెండి."

"ఆ, సంగతేదో ఆ కార్డుముక్కలో గీకేసిపోనా, అదిలేకుండా బోడితంతర ముకట్టి తోసేశాడు, మహానుభావుడు."

"ఇక్కడికొచ్చాక చెప్పుదామనుకున్నాడు కాబోలునండి విషయాలన్నీను."

"అఁ, అఁ, ఇక్కడికొచ్చాక చెపుతాడు, మామయ్యని యిబ్బందిపెట్టడానికొచ్చి







# చదవాలి - సుఖపడాలి!

దాంపత్య జీవితంలో బలహానులయి, నాశనమయ్యేవారి నుద్ధరించుటకు ప్రముఖ డాక్టర్లు కనుగొన్న అనేక అమూల్య రహస్యాలు "జీవిత రహస్యాలు" అనే తెలుగు పుస్తకంలో ఉన్నాయి. స్వప్నస్ఖలనం ఇతర గుహ్యాభ్యాసాలు చెడ్డవే అయినను, వాటివల్ల అందరూ అనుకొనే ప్రమాదాలు లేవని నిరూపించిన వివరాలు, ఒకవంతు వీర్యానికి 80 వంతుల రక్తం నష్టం అవుతుందనేది అబద్ధమని రుజువుచేసిన వివరాలు, బీజాలు హెచ్చుతగ్గులు, నొప్పులువల్ల, బుడ్డ వరిబీజాలు రాకుండ తీసుకోవలసిన జాగ్రత్తలు, సుఖవ్యాధులు రాకుండాను, వస్తే పోగొట్టుకోవటానికి అనుభవమార్గాలు, శీఘ్రస్ఖలన కారణమున విచారించే వారి నుద్ధరించుటకు నవీనముగా కనుగొన్న వివిధ మార్గాలు, గర్భనిరోధ మార్గాలు మొదలయిన వెన్నో అంగులో వున్నాయి. రచన: ఏ. యస్. మూర్తి, యం.ఏ. అనేక వందల అమూల్య విషయాలు తెలుసుకొని, మీ దాంపత్య జీవితాన్ని ఆనందమయం చేసుకోవటానికి మీరు వెంటనే చదవదగ్గ పుస్తకం. వెల రూ. 3-50. పోస్టు ఖర్చులు ఉచితం. ఇవి క్రిందిచోట మాత్రమే దొరుకును. 'దేశసేవ ప్రచురణలు, ఏలూరు, ఆంధ్ర'కు ఉత్తరం వ్రాస్తే వి. పి. పోస్టు ద్వారా మీకు ఈ పుస్తకం వెంటనే పంపబడును. త్వరగా వ్రాయండి.

S ... K


# అల్లుని ఆగమనం

కూర్చున్నానని......అసలు రావటమే లే, ఎదన్నా అటంకమొచ్చి......రైలందకో, సెలవు దొరకకో..."

"బాగా నేఉంది మీ ఊహాలుమీరూను. అవేం మాటలండి, శుభంపలక రా మంకెన్నా అంటే. పెళ్ళికూతురుముండ" ఎదురొచ్చిందన్నాడుట వెనకటికొకడు. అలా విసుక్కుంటారెందుకండి. నా బంగారుతల్లి ని, అల్లుణ్ణి, ఏమన్నా అంటే నేనూరుకోను."

"ఊరుకోకపోతే నెత్తినెట్టుకో, నేను వాళ్ళనేమీ దుయ్యబట్టడం లేదు.

"సరే! మీరు కబుర్లతో కాదు, రైలొచ్చే వేళయింది, బయల్దేరండి తొందరగా..."

"మన అల్లుడేం బుచ్చిపాపాయిటే మూరుబడ్డానికి. హాయిగా, నేరుగా యింటికొచ్చి వాల్తాడు."

"అతనికి యిల్లు తెలియదని కాదండో మహాప్రభో! మీరు స్టేషన్‌కెళితే అతనెంతో ఆనందపడతాడు. మీరు ఆలస్యం చేస్తే కాదు. ముందువెళ్ళాలి."

"ఉండవే యీ గడ్డమేసుకుని ఎలా పొమ్మంటావు?"

"పెద్దవాళ్ళు, మీకేంఫరవాలేదులెండి. అన్నిటికీ యిప్పుడే తెచ్చిపెట్టుకుంటే ఎలా?"

"ఎర్రగా బుర్రగాఉంటేనా? గడ్డంగ్గా గీసుకుని శుభ్రంగా ఉండొద్దూ."

"మీ ముఖానికేమండి బ్రహ్మవర్చస్సు ఉట్టిపడుతుంటేనూ."

"అయితే యిప్పుడు నీకోసంటే, గడ్డం గీస్తానంటూంట? నీకు నచ్చితే సరిపోతుందా? అల్లుడికి నచ్చద్దూ? నేనిగడ్డంతో వెళితే, 'నాన్సెన్స్, నువ్వు నామామవి కాదంటాడు;' పోనీ పదిరూపాయిలు ఎక్కడైనా తెమ్మన్నావుగదా. ఎవడిదగ్గరకైనా వెళ్ళాలా? వాడికోసమైనా మరి నేను గడ్డం గీసుకోవాలంట్నావా."

"మీరు గడ్డాలు గిడ్డాలు, గీక్కుంటూ, గీసుకుంటూ కూర్చుంటే రైళ్ళు ఆగుతాయిటండి. అబ్బబ్బ అంతా నాకేకావాలి. మీకొమాత్రం పట్టకపోతే నేనెంతకని చస్తాను."

"ఫో, ఫో, ఫొమ్మంటమేనా వేరే ఆలోచనేమైనాఉందా. ఎప్పుడో తొమ్మిదిన్నర గంటలకు బండీ అయితే యిప్పటినుంచి ఎందుకొ ప్లాట్‌ఫారంమీద నేను, ఉత్సవ విగ్రహంలా."

"అప్పుడే అయింది, మీరు దోవలో ఆ కబుర్లుచెప్పి, యీ కబుర్లుచెప్పి పైకంతీసుకుని స్టేషనుచేరేసరికి ఆ వేళఅవనే అవుతుంది."

"అయితే యింతకు అల్లుడొస్తున్నాడంటే నాకే ఆతురా లేదంటావు. అతనంటే నాకే మాత్రం ప్రేమ లేదంటావు. అంతేనా నీ సారాంశం. ఏదీ! చూదాం రమ్మను మన బజార్లో ఏ మామగారు అలా చేశాడో? చాలా గా అల్లుణ్ణి నెత్తిన పెట్టుకున్న మామ ఎవడే యీ టౌన్‌లో. దాస్తే దాగుతుందా ఏమిటి? ఎవరో అనను కూడా అన్నారట మన అల్లుడితో 'ఒరేయ్! నువ్వు భలే మామను సంపాదించేవు లేరా, అదృష్టవంతుడివి పో' అని."

"ఇలాగే అల్లుడిమీద ప్రేమ ప్రేమంటూ, ఇంట్లోనే కూర్చోండి; సరిపోతుంది. వస్తానని వ్రాసినా కూడా స్టేషనుకు రాలేదే మామగారని అతను అనుకుంటాడు. నేనూ పోతున్నా" అంటూ చరచరా వాకౌట్ చేసింది సుందరమ్మ వంటింటివైపు.

"ఒసేవ్ నువు పోతే ఎలాగే అపన్నాం గదే! ముందు చిల్లర డబ్బులుంటే ఓ మూడణాలు ఇలా నా ముఖాన్న పారేసిపో. ఈ గడ్డం తీసేయించి అలా స్టేషను కెడతాను."

"నాదగ్గర పైసా కూడా లేదు" రుక్మిణమ్మ అశ్రద్ధగా అన్నది వంటింట్లోకి పోబోతూ ఆగి.

"ఇంట్లో దమ్మిడీ లేదు గాని. అమ్మగారు, అల్లుణ్ణి తీసుకొచ్చి కూర్చోబెట్టమంటుంది. అంతలవాళ్ళు ఎలా వచ్చినాసరే ముందు, రావుబహద్దూర్ గారి మర్యాదలన్నీ జరగవలసిందే. ఇంట్లో అందుకు నన్ను పీకేస్తుంది ఇది. అకేషన్ కనక అప్పు చెయ్యమంటుంది. మొత్తంమీద నువ్వూ హక్కులు సాధిస్తున్నావే రుక్కూ."

"నాతో మాటలేనా మీరేమైనా కదిలేదుందా చెప్పండి ముందు."

"ఈ తొంటిచేత్తో ఎక్కడికి పొమ్మంటావే మాసిన గడ్డం ముందేసుకుని! ఈ దివాలా ముఖంతో ఏ పనీ కాదు గాని, నా మాట విని, ఆ పోపుల పెట్టెలో చిల్లర డబ్బులేమైనా ఉంటే యిలా పట్రా చెప్తా."

"ఇంకెక్కడున్నాయండీ; అన్నీ ఖర్చయిపోయాయిగా"

"అడుగు బొడుగు ఏమన్నా ఉన్నాయేమో చూడవే, వెతికితే రూపాయిదాకా చిక్కక పోదూ."

"సరే. మాట చెపితే నమ్మకం లేదేమో మీకు; అదేదో మీ ముందే వేస్తాను చూసుకోండి" అంటూ లోపలికెళ్ళింది ఇల్లాలు.

"మళ్ళీ తనేమీ కష్టపడటానికి వీల్లేదు మహారాణిలాగా. పురమాయింపులయితే జోరుగా సాగిస్తుంది. మాటకి ముందు ఏదైనా అడిగితే లేదని ఫిరాయించడం" అని భార్య తత్వం మీద ఓ చిన్న సాలిలక్వీ చెప్పుకున్నాడు భర్త.

"ఏమండోయ్! మీ మాటే నెగ్గిందండి... ఇవిగో సరిగ్గా మూడణాలే ఉన్నాయి" అని కామయ్య చేతిలో పెట్టింది రుక్మిణమ్మ.

"నే చెప్పలేదటే ఉంటాయని, అందులోను, సరిగ్గా మూడణాలే కూడా ఉంటాయి నాకొక్కడికి కావలసింది ముందు మూడణాలని నీకు తెలుసుగా. అందుకని అంతకంటే బహుశ ఎక్కువుండవు," అన్నాడు కామయ్య ఎంతో వ్యంగ్యంగా, పోనీ మిగతావి నువ్వే ఉంచుకోలే అనే అర్థం స్ఫురించేటట్లు.

"లేకపోతే వందలు దాస్తారేమిటండీ పోపుల పెట్టెల్లో."

"సరేగాని నేను వెడుతున్నాను. వచ్చేటప్పటికి వేడినీళ్ళు పెట్టి వుంచు, మా ఇద్దరికీ" అని కామయ్య రోడ్డుమీదికి బయల్దేరేడు—

గడ్డమయిపోయాక షాపులోని అద్దంలో నిలువునా తనొక్కసారి చూసుకున్నాడు. "నాకేమంత నిండయిన విగ్రహమయితేనూ, మహారాజ ఠీవితో" అనుకుని బయటికొచ్చి టైము చూసుకున్నాడు. రైలు రావడానికి ఇంక ఒక్క అరగంట వ్యవధి మాత్రమే ఉన్నది. మెల్లగా స్టేషనువైపు బయల్దేరేడు. చిన్నగా నడక సాగుతోంది. అల్లుడొస్తాడు. కృష్ణమూర్తి వస్తాడు. ఎంతో మర్యాద చేసి పంపాలనే తన ఉత్సాహం కూడా. అల్లుడిమీద తనకేమీ కోపం లేదు. కాని పరిస్థితి పనిగట్టి నట్లు, సమయానికొచ్చి పడుతున్నాడే అనుకున్నాడు. తనకీ రోజేదో ఇబ్బంది వచ్చిందని అతన్ని విసుక్కోవడం తగదనుకున్నాడు. అతని సరదా పాడుచేయరాదని పశ్చాత్తాప ధోరణిలో విచారించుకున్నాడు. ఏమయినా సరే, ఎవర్నయినా అడిగి ఒక పది రూపాయలు తీసుకు వెళ్ళాలని నిశ్చయించుకున్నాడు. ఒకడు కాకపోతే ఒకడన్నా యివ్వడా అని అతని ఆశ. తనసొమ్ము ఎంతమంది తిన్నారు కారు. అయినా తనెప్పుడూ చెయిచాచి


# చక్కదనమును గురించిన మొదటి పాఠము



చిన్నవాడే, కాని సొగసుగా కనపడాలని ఉవ్విళ్ళూరుతున్నాడు. వానికి ఒత్తుగా పెరిగిన నల్లని కేశములను చక్కగా ఉంచుకోవడములోని రహస్యము పాపం, వానికి తెలియదు. వానికి టాటావారి పెర్‌ఫ్యూమ్డ్ కోకోనట్ హెయిర్ ఆయిల్‌ను గురించి చెప్పండి. ఈ శుద్ధమైన కొబ్బరి తల నూనె పరిమళము ఎంతో తేలికగా, ఆహ్లాదకరముగా ఉంటుంది. కేశములను ఆరోగ్యవంతముగా ఉంచి, సొగసుగా కనపడేలా చేయుటకు దీనిని పాతిక ఏళ్లుగా జనులు వాడుతున్నారు!

టాటావారి
సుగంధిత
కోకోనట్
హెయిర్
ఆయిల్




ది టాటా ఆయిల్ మిల్స్ కంపెనీ లిమిటెడ్

# ★ అల్లుని ఆగమనం ★

యాచించలేదు. అవసరంగూడా లేకపోయింది.

నిజం మాట్లాడితే, శివకామయ్య నోరు తెరిచి అడిగితే ఎవరైనా యివ్వవలసిందే. మనిషి ఎంతో మంచివాడని అప్పదాగుల కెరుక. చాలా సరదా అయినవాడు. వసంతాలు దాదాపు ఏభైదాకా చూసినా ఒంట్లో జవసత్వాలు నిలబడి ఉన్న మనిషి.

ఓ యబ్బ! వసుదేవుడంతటి వాడు గాడిద కాళ్ళు పట్టుకున్నాట్ట. మరేం ఫరవాలేదనే దృఢనిశ్చయంతో తనూ పట్టుకున్నాడు. కాని యీ గాడిదలు తనను యీడ్చి తన్నినట్లయింది. ఒకళ్ళని కాదు, యిద్దర్ని కాదు, ముగ్గుర్ని సవరించి చూశాడు. అప్పు పుట్టలేదు. వారంతా పాపం, ఎంతో సానుభూతి చూపుతూ డబ్బుమాత్రం తనవద్ద లేదంటే లేదన్నారు. లేనందుకు విచారిస్తున్నామన్నారొకరు. కామయ్యకి మొదటి దెబ్బకే తలకొట్టేసినట్లయింది. కాని, అవసరం కొద్దీ, అభిమానం చంపుకుని నిష్ప్రయోజనంతో మూడు గుమ్మాలు దాటవలసి వచ్చింది. ఎంతో పరిచయస్తులైనా కాదన్నారు. వారు చెప్పేదాంట్లో సత్యాసత్యాలు నిర్ణయించవలసి ఉంటుందనే ఆలోచన శివకామయ్యకు కలగడానికి అవకాశం లేకపోయింది. లోకాన్ని ఏకంగా నిందించి ఊరుకున్నాడు. ఏర్పడిన పరిస్థితికి తనమీద తనకే విసుగెత్తుకొచ్చింది. తనిప్పుడు డబ్బులేనివాడయ్యాడు. నిజం చెప్పినా యివ్వలేదు. సాత్వికంగా బొంకినా యివ్వలేదు. ఇక తనేం చేస్తాడు: 'అంతేలే, ఖర్మ నేడు కాలితే అన్నీ యిలాంటిదే బిరిగొట్టు ముఖాలే ఎదురవుతాయి' అనుకున్నాడు. అడుగులు నీరసంగా వేస్తున్నాడు. ముందుకు పోలేకపోతున్నాడు. వెనకనుంచి ఏదో కర్తవ్యం తనని ముందుకు తోసుకెడుతోంది.

బండిరావడానికి టైమింకెంతో లేదు. స్టేషను చేరుకున్నాడు. సిగ్నలు యిచ్చేరు రైలుకి. బరువుగా నడుస్తున్నాడు ప్లాట్‌ఫారంమీద. జేబులు తేలిగ్గానే ఉన్నాయి. శరీరం తూకానికి పెడితే పదిపౌనులు మాత్రమే తగ్గి ఉండవచ్చు. అక్కడున్న బెంచీమీద కూర్చున్నాడు వెళ్ళి. చేతులు రెండూ ఒక్కసారి రెండు లాల్చీ జేబుల్లోకి పోయి, గోదసినంతా ఒకసారి వెతికి మళ్ళా బయటకొచ్చి పడ్డాయి. దూరంగా రైలు కూత వినపడింది. కామయ్య ఉలిక్కిపడి లేచేడు. తనెందుకొచ్చినట్లు యిప్పుడిక్కడికి. పైగా తన ముఖం చూడగానే అల్లుడేమీ అనుకోడు గదా, సుస్తీ, ప్రమాదాలు వగైరాలలో చిక్కుకున్నట్లు.

"బాబూ కృష్ణమూర్తి! నీ మామయ్య మర్యాద మంటగలిపేవు గదయ్యా. లేకపోతే ఏమిటీ ప్రయాణం? యిప్పుడెందుకొస్తున్నావు. నాదగ్గర డబ్బులు లేవు. నీ ఖర్మ ఏడు!' ఇది శివకామయ్య స్వగతం.

రైలు ప్లాట్‌ఫారంమీద కొచ్చి ఆగింది. కామయ్యఒళ్లు ఒక్కసారి ఝల్లుమని తిరిగి సర్దుకుంది. ఆపైన ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొందామనే మొండి ధైర్యం పుట్టుకొచ్చింది. ఎంతో సంతోషం తెచ్చిపెట్టుకున్నాడు. ముఖమంతా చిరునవ్వుతో తాండవింప చేయబోయాడు. పంచ పకడ్బందిగా సరిచేశాడు. ఉత్తరీయం మెడమీదుగా వేసి రెండుచేతులతో లాగి పట్టుకున్నాడు.

రైలునుంచి దిగిన ప్రయాణీకులంతా తనను అటుప్రక్కనుంచి యిటుప్రక్కనుంచి రాసుకుపోతున్నారు. ముఖాలు బాగా పరికించి చూస్తున్నాడు కామయ్య. ఆహా! అతను కనపడ్డంలేదు. దిగివచ్చిన జనం పల్చబడ్డారు. పదిఅడుగులు ముందుకేశాడు కామయ్య. ఒక సెకండుక్లాసు పెట్టెదగ్గర ఆగేడు. ఇతను ఆగడమేమిటి, అదే పెట్టిలోంచి ఫుల్ సూటులో ఓ దొరలా కృష్ణమూర్తి దిగడమేమిటి ఒకేసారి జరిగేయి. మామగారు ఆనందంతోపాటు ఆశ్చర్యమూ పడ్డారు. నవ్వుతూ ఎదురుగా నుంచున్నారు. అల్లుడు దిగుతూనే మామగారి కుశలమడిగేడు. అత్తగారి ఆరోగ్యం అడిగేడు. 'ఆల్ ఆర్ సేఫ్ హియర్, అండ్ హోప్ దిసేమ్ విత్ యూ' ప్రసంగం అయిపోయింది.

> కంపెనీ యజమాని బంట్రోతుతో.
>
> "కాషియర్ ఏడి?"
>
> 'గుర్రప్పందాలకు వెళ్లారండీ - గిండీ -'
>
> "ఆఫీసు టైంలో గుర్రప్పందాలా నాన్సెన్స్.'
>
> 'మరి ఎకౌంటులో వాడుకున్నది సద్దటానికి ఇదే ఆఖరు ఛాన్సట సార్.'

"పదండి వెడదాం" అన్నాడు కృష్ణమూర్తి. వెంట ట్రంకులు గట్రా లేవు గాని, చిన్న పద్దే అనుకున్నాడు కామయ్య. ఇద్దరు మౌనంగా గేటువైపుకు అడుగులు వేశారు. కామయ్య చిక్కులో పడ్డాడు. గాబరాగా అనుకుంటున్నాడు. 'ఓరి వీడి తస్సదియ్యా చూడబోతే ప్రిన్స్‌ఫిలిప్ దిగినట్లు దిగేడు. కనీసం టాక్సీఅయినా తేవాలిగావును యింటికి పట్టించుకుపోయేందుకు. పోనీ ఎంత సింపిల్‌గా పోయినా, కనిసం సైకిల్ రిక్షా...వీల్లేదే అదిగూడా యిప్పుడు' అని.

స్టేషనువదిలి యిద్దరూ రోడ్డెక్కేరు. రిక్షా స్టాండు దాటిపోయాక కృష్ణమూర్తితో కామయ్యగారే అన్నారు. "పోని రిక్షా ఎక్కుతావేమిటి?" అని, పదాలు మెల్లగా జారవిడుస్తూ.

"అబ్బే ఎందుకండి యింతలోనే రిక్షా! నడిచివెడదాం మాట్లాడుతూ."

"మా నాయనే యింకో పది కాలాలపాటు ఎక్కువగా బ్రతుకు," అని దీవించేరు లోలోపల కామయ్య. ఇద్దరూ కలిసి యింటికొచ్చేరు. అల్లుడు రావడం రుక్మిణమ్మకి ఆనందం కలిగించింది. గుమ్మంలో కాలు పెట్టగానే, ఆవిడ [illegible], తనహోదా ప్రకటించుకునేందుకు కాబోలు. 'అదేమిటి నడిచేవచ్చేరు రిక్షాలోనన్నా రాకుండా" అని

"ఆఁ...అఁ రావమ్మా. ఏ బ్యాంకన్నా దోచుకురా," అందామన్నంత కోపమొచ్చింది కామయ్యకి.

"మావయ్య అలా, అనే అన్నారు, కాని నేనే వద్దన్నాను." అన్నాడు కృష్ణమూర్తి సమాధానంగా. రుక్మిణమ్మ, శివకామయ్య, వాళ్లమ్మాయిని గురించి తిరిగి తిరిగి, మరీ మరీ ప్రశ్నలు వేసి క్షేమవార్తలు సమాధానంగా రాబట్టుకున్నారు.

అల్లుడొచ్చినందుకు సంతోషమే అయినా. తామెక్కడ వెలితిపడిపోతామో అని భయపడుతున్నారు యింటికైన వారిద్దరు. ఈ దంపతులకి వారి అల్లుడెందుకొచ్చేడో అప్పటికి తెలియదు ఎన్నాళ్లుంటాడో అన్నది అంతకన్నా తెలియదు. ఎంత అప్పు చెయ్యాలో అన్న అంచనా కూడ లేదు. ప్రథమకర్తవ్యంగా అత్తగారే అందుకుని అన్నది "బాబూ స్నానానికి లేస్తావా? నీళ్లు సిద్ధం చేశాను. వేడినీళ్లు పోసుకుని కాస్త కాఫీ త్రాగుదువుగాని," అని.

తను తెచ్చుకున్న హిందూ పేపరు, చదువుతూ చదువుతూ, మూసేసి అవతలపెట్టి "వస్తున్నానండి స్నానానికి లేస్తాను" అంటూ స్నానానికని దొడ్లోకి వెళ్లేడు మూర్తి. దంపతులిద్దరూ లోపలికెళ్ళి

మాట్లాడుకుంటున్నారు తరువాత కార్యక్రమం విషయమై.

"ఏమండి, మరి అతను రానే వచ్చేడు. మంచి మంచివి నాలుగు కూరలు, నే నిక్కడేమీ స్పెషల్స్ చెయలేనుగనుక ఆ నైజాం హోటలునుంచి రెండు మూడు రకాల స్వీట్లు పట్రండి...ఆఁ...మర్చి పోయాను. ఒక డజను చక్కరకేళీలు కూడా పెద్ద సైజువి కావాలి. మిగిలినవేవో యింట్లో ఉన్నాయి."

ఈ మాటలువిన్న శివకామయ్యకి, తన్నెవరో యిస్సిరి పుచ్చుకుని గోతిల్లోకి నెట్టినట్లయింది.

"ఇంతేనా. యింకేమీ అక్కర లేదూ," అని మాత్రమే అన్నాడు విసుగ్గా అసమర్థుని అవస్థలో యిరుక్కుని.

"అయితే ఏమంటారు?"

"ఏమనేదేముంది, నా దగ్గర యిప్పుడు, చక్రకేళీ తొడిమకూడా కొనడానికి డబ్బులేదు."

"అయ్యొ గతి! మరి ప్రొద్దున్నించి చెవిలో గూడుకట్టుకుని చెప్పేదంతా యీ చెవితోవిని ఆ చెవితో వదిలేసి వచ్చేరా?"

"వదిలేసి రాలేదు. ఇంకోళ్ళ చెవిలో గూడా వేసి డబ్బులేదనిపించుకుని మరీ వచ్చేను. ఏం చేయమంటావు రోజు అలాంటిది. అమావాస్య మంగళవారంకంటే దరిద్ర గొట్టుది. అందుకే ఏమీ ప్రయోజనం లేక పోయింది. కనుక నావంతేదో పూర్తయింది. ఆ ఏడుకొండలవాడి దయవల్ల నువ్వేదైనా ప్రయత్నంచేసి నెగ్గాలి. అయినా అడిగి చూడు పక్కింటావిడని."

"అయ్యొరామా! నాకే పెట్టేరు, ఎసరు. సరే నే నెలాగో లాగు ఆవిడ నడిగి పట్టుకొస్తాను. కాని యింతకు ఎంత తెమ్మంటారు ఖర్చుకు."

"అయితే ఉండు, అలుసిగారి మకాం ఎన్నాళ్ళో కాస్త ఆరాతియ్యనియ్. ఆ పైన బడ్జెట్టు ముసాయిదా అంచనా వేస్తాను."

"మాడు నాయనా కృష్ణమూర్తి భోజనానికి పెద్ద ఆలస్యమేమీ కాంపెగు. నువ్వు మళ్ళా ఎక్కడికీ వెళ్ళకు. పదకొండు కొట్టగానే యిద్దరం లేద్దాం," అని కామయ్య అల్లుణ్ణి కోరేరు అర్ధాంగి ఓప్రక్కన సపోర్టు యిస్తూండగా.

"ఆఁ మీకు చెప్పడం మర్చిపోయాను, నాకోసం భోజన సదుపాయాలేమీ పెట్టుకోకండి." అంటూ కృష్ణమూర్తి సమాధాన మిచ్చేడు, తినవచ్చినపని వేరన్నట్లుగా.

అతనేదో చెప్పబోతున్నాడు కాని, అత్తయ్య మామయ్య కలసికట్టుగా "అదేమిటి?" అంటూ అడ్డుతగిలేరు. కామయ్య చెవుల కేదో మంగళవాయిద్యాలు వినిపిస్తున్నట్లుగా ఉంది. తనకెవరో ఒకదోవ చూపిస్తున్నట్లుగానే ఉంది.

ఇవాళ మాక్లాస్ మేట్ కృష్ణమూర్తి పెళ్ళికొడుకు. పెళ్ళికూతురుగూడా ఎవరో కాదు, మా సత్యనారాయణ మామయ్య కూతురే; నేనందుకేవచ్చేను. అసలు రాగలనని అనుకోలేదు. వాడు నిన్న వైరిచ్చిన మీదట రాకతప్పిందికాదు అది బ్రహ్మ ప్రయత్నంమీద సెలవు గ్రాంటు చేయించుకుని అందుకని నేనక్కడికి వెడతాను. మావయ్య మీరుకూడారండి. బంధుమిత్ర సపరివార సమేతంగా అన్నారుగా శుభలేఖలో" అన్నాడు కృష్ణమూర్తి నవ్వుతూ.

శివకామయ్యకి తన నెత్తిమీద గున్న ఏనుగు భోషాణం, క్రిందకి దించినట్లయింది. ఎంత విషయాని కెంతహంగామా జరిగింది. ఎంత అల్లరయిపోయింది. "మచ్ యాడో ఎబౌట్ నథింగ్" అనుకున్నాడు.

"నేరావటం సరేలే...దానికేం తప్పకుండా నువ్వు వెళ్ళువుగాని. ఈ పూటకి యిక్కడుండి, రాత్రి డిన్నరుకి పోవచ్చును గదా" అన్నారు అతను ఎటుతిరిగి మాట తప్పనిమనిషని ఎరిగుండి.

"అలాకాదులెండి, నాకు సెలవుకూడా లేదు, రాత్రికల్లా నేను తిరిగివెళ్ళి పోవాలి. అక్కడ మీ అమ్మాయి కూడా భయపడు తుంటుంది. మళ్ళీవస్తాంగా పండుగకి," నవ్వుతూ అన్నాడు మూర్తి.

"అదానిశేషం...నువ్వంటావని మీ మామయ్య ఏవేవో చాలాచాలా తెచ్చేరు, అల్లుడికల్లుడికంటూ" అనేసింది రుక్మిణమ్మ భర్తమర్యాదను కప్పుకోస్తూ.

"అచ్చే, యివాళమటుకు నాకోసమేమీ చెయ్యొద్దు" అన్నాడు మూర్తి.

"సరే యికనువ్వలా అంటే, మేమే మంటాం చెప్పు," అంటోంది అత్తిగారు, తెచ్చిన విలువగల సరుకంతా దండుగయి పోతోందేనన్న బాధ ఒక్కటే తన కున్నట్లు.

"నా సామిరంగా, కోయ్, కోయ్, అనుకున్నారు శివకామయ్య నేపథ్య రహస్యం వెల్లడికానందుకు. ★

మేష్టారు: ఒకేరాముా పంచదార ఎక్కడ దొరుకుతుందిరా?

గోపీ: ఇరుగుపొరుగు ఇళ్ళల్లో సార్ బదులుగా.

* * *

'ఏమ-డీ వాళ్ళ అమ్మ ఆస్తి నంతా ఇచ్చిందని మీగు ఆమెను చేసుకున్నారుకదూ అప్పట్లో'

'ఛాఛా - వాళ్ళ అమ్మ ఆస్తి ఇచ్చిందనికాదు, ఎవరిచ్చినా చేసుకునే వాణ్ణే.'


మీ పిల్లలు సరిగ్గా అల్లరి చెయ్యకపోతే

బుడుగు

బొమ్మల పుస్తకం ఒకటి కొనివ్వండి. వాళ్లకి బుడుగు అన్నీ మప్పిపెడతాడు.

మూడు రంగుల అట్ట, రంగురంగులబొమ్మలు

వెల: రూపాయిపావలా

ఆంధ్ర గ్రంథమాల,
7 తంబుచెట్టి వీధి, మద్రాసు-1.

LEUCODERMA

(శ్వేతకుష్ఠు)

వలన యెంతమాత్రం భయపడనక్కర లేదు. మావద్ద గల ప్రఖ్యాత ఆయుర్వేద ఔషధములు సులభముగా, నమ్మకంగా తెల్ల, ఎఱ్ఱ మరేరకమైనవాడలనైన, శరీరంలో యేభాగమునందున్నా పోగొట్టును. వేనవేలు మా మందుల విజయమునుగూర్చి ప్రశంసిస్తున్నారు. పైపూత, లోనికి మందు సీసా 1 టికి

రు. 7/- మాత్రమే.

Vaidyaraj Ramsharam Lalgupta,
(AP.)PO. Rajdhanwar(H.Bagh)

అసాధారణ చికిత్స

అశలు ఎదలుకొన్న కుష్ఠ రోగులకు ఆను సారాణ అసాధారణచికిత్స ఆశలు రేకెత్తించును మొండి చర్మ వ్యాధులకు కూడా చికిత్స చేయబడును.

వెంటనే సలహా తీసికోండి:

అశోక్ స్కిన్ క్లినిక్

1/200, టంకసాల వీధి,
(రాముని గుడిదగ్గర) మద్రాసు-1.

శని, ఆదివారాల్లో మాత్రం పనిచేయును